## రెండు రోజుల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు పూర్తి కావాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

**విశాలాంధ్ర - విజయనగరం :** ఎన్నికలకు సంబంధించి పాత ట్రెజరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో అన్ని రకాల ఏర్పాట్లను రెండు రోజుల్లో పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ జే సి కార్తీక్, డి.ఆర్.ఓ అనిత తో కలసి కంట్రోల్ రూమ్ ను సందర్శించారు. కంట్రోల్ రూమ్ లో ఎన్నికలకు సంబంధ్ధించిన ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వార్తల మానిటరింగ్, తదితర సేవలకు సంబంధించి పలు శాఖల నుండి అధికారులను,

సిబ్బందిని నియమించారు. పోల్ డే రోజున వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణకు అవసరమగు ఏర్పాట్లను చేస్తున్నారు. అందుకు అవసరమగు టివిలు, కంప్యూటర్లు, ప్రింటర్లు, జెరాక్స్, ఇంటర్నెట్, మైక్ సిస్టం, టేబుళ్లు, కుర్చీలు ఇతర సదుపాయాలన్నీ రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అదే విధంగా కలెక్టరేట్ లోపల ఉన్న చెత్త ను తొలగించి మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వెంటనే మున్సిపల్ కమీషనర్ తో మాట్లాడాలని డి.ఆర్.ఓ కు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఓటు విలువను తెలిపే పలు స్లోగన్ల పోస్టర్ల ను కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ వెంట సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, సి పి ఓ బాలాజీ, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ రాజ్ కుమార్, హౌసింగ్ పి.డి. శ్రీనివాస రావు, డి.పి.ఆర్.ఓ రమేష్ ,కలెక్టరేట్ ఎ.ఓ ప్రభాకర్, ఎన్నికల విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

### విశాఖ డైరీ దుప్పట్లు పంపిణి

**విశాలాంధ్ర - భోగాపురం :** భోగాపురం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో పాడి రైతులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పాల కేంద్రంలో పాలు పోస్తూ విశాఖ డైరీ వారు అందించిన సుఖీభవ కార్డు కలిగిన పాడి రైతులకు భోగాపురం పాలకేంద్రం అధ్యక్షురాలు బాలిపల్లి జ్యోతి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎన్నో సౌకర్యాలు అందిస్తున్న విశాఖ డైరీ సేవలను ప్రతి రైతు వినియోగించుకోవాలని, అలాగే పాడి రైతులకు గత సంవత్సరం సరఫరా చేసిన పాల బట్వాడా ఆధారంగా సంక్రాంతికి బోనస్ అందించామని తెలిపారు. పాడిరైతులకు డైరీ సంక్షేమ నిది ద్వారా జీవిత బీమా, పాడి పశు వులకు వైద్యంతో పాటు బీమా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ వాసు బాబు, బాలిపల్లి సత్తిబాబు, వేతన కార్యదర్శి, రామకృష్ణ, సహాయకుడు దుబ్బాక. బాబురావు,పాడి రైతులు పాల్గొన్నారు.

### తహశీల్దార్‌గా ప్రశాంత్ కుమార్

**విశాలాంధ్ర - తెర్లాం :** తెర్లాం మండల తహశీల్దార్‌గా కదినికోట ప్రశాంత్ కుమార్ కొత్తగా మంగళవారం విధుల్లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా విలేకర్ల తో ఆయన మాట్లాడుతూ తెర్లాం మండల ప్రజలకు, రాజకీయ నాయకులుకు, నాతోటి అధికారులకు, కింద స్థాయి సిబ్బందికు నా సేవలను వినియోగించు కుంటారు అని కోరుకుంటున్నాను అన్నారు నేను వేపాడ మండలం లో తహశీల్దార్ గా పని చేసి బదిలీలో భాగంగా తెర్లాం తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించాను అని, ఈ మండలం లో ప్రజలు, రాజకీయ నాయకులు నాకు సహకరిస్తారని కోరుతున్నాను అని ప్రశాంత్ కుమార్ అన్నారు.

### తాగునీటి సమస్య లేకుండా చర్యలు

#### ఎంపీపీ పొట్నూరు ప్రమీల

**విశాలాంధ్ర - గుర్ల :** గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం నిర్వహిస్తు న్నామని ఎంపీపీ పొట్నూరు ప్రమీల అన్నారు. మండలంలోని అన్ని గ్రామంలో తాగునీటి బోర్లు, వాటర్ ట్యాంకులు పరిశుభ్రం చేసేందుకు నిర్వహించే సమ్మర్ క్రాస్ ప్రోగ్రాంను మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, రాజాం నియోజకవర్గ వైకాపా పరిశీలకు కె.వి. సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామి నాయుడు, మండల సిఎస్సి కన్వీనర్ బోళ్ళ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో వెంకటరమణ, జె.ఇ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### బూత్ ఇంఛార్జ్ నాగరాజుని పరామర్శ

**విశాలాంధ్ర - వేపాడ :** మండలంలోని వావిలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బూత్ లెవెల్ ఏజెంట్ బుడ్డిగ నాగరాజు గత కొద్దిరోజులుగా అనారోగ్య కారణముగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసు కున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ మంగళవారం పరామర్శించారు. అలాగే బుడ్డిగ నాగరాజు యొక్క ఆరోగ్యం గురించి కోళ్ళ రాంప్రసాద్ స్వయంగా మాట్లాడి ఆరోగ్య విషయమై అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బంది కలిగిన అండగా ఉంటామని, ధైర్యముగా ఉండాలని పార్టీ కార్యకర్త నాగరాజుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు మండల మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, వేపాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టాడ రమణమూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, వావిలపాడు మాజీ ఉప సర్పంచ్ గుంటపల్లి దేముదునాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

### విద్యార్థులకు 5000 రూపాయల ప్రోత్సాహం

**విశాలాంధ్ర - శృంగవరపుకోట :** ఎస్.కోట సీతారాంపురం వాస్తవ్యులు డోకుల అప్పలనాయుడు వారి తండ్రి మల్లు నాయుడు జ్ఞాపకార్థం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుచున్న మనవరాలు డోకుల చైతన్య ప్రజ్ఞా సాయి చేతుల మీదుగా తనతోపాటు చదువుతున్న తన స్కూల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు చదువులో స్కూల్ టాపర్ ఎం.గోపిక, యోగాలో బి.శ్యామ్, చిత్రలేఖనంలో కె.రేణుక, ప్రాంతీయ భాషలో ఎం. మాధురి, పాటలు సీహెచ్. నవ్య, స్పోర్ట్స్ వి.కావ్య, ఉత్తమ విద్యార్థిగా కె.లావణ్య మొదలగు విభాగాలకు 5000/- ఎస్బీఐ అకౌంట్లు ఓపెన్ చేసి మంగళవారం ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంగారు ఉమామహేశ్వరరావు, గ్రామ పెద్ద తానవరపు గోవింద, ఉపాధ్యాయ కార్యదర్శి వి.ఈ సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్న అప్పలనాయుడుకి ధన్యవాదాలు తెలియజేస్తూ ఇంత మంచి కార్యక్రమాన్ని వారి అమ్మాయి చేతుల మీదుగా నిర్వహించినందుకు పాఠశాల మీకు ఎప్పుడు సాధర స్వాగతం పలుకుతుందని కొనియాడారు.

### మంచి చేసే వారికి మీ మద్దతు తెలపండి

#### తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు

**విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ :** మానవతా దృక్పథంతో ఆలోచించి మంచి పనులు చేసే వారికే మద్దతు తెలపాలని పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు, టిడిపి జనసేన బిజెపి విజయనగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. మంగళవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం లో రోటరీ క్లబ్స్ మరియు ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడారు. విలువలతో కూడుకున్న రాజకీయానికే ప్రాధాన్యత ఇచ్చి అటువంటి వ్యక్తుల్ని చట్టసభలుకు పంపాలన్నారు. ఈ వైకాపా ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మనమంతా గమనించి రానున్న ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలన్నారు. పేద ప్రజలు భవిష్యత్తు బాగుండాలంటే ఈ అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలపై పన్నులు భారం మోపి వారి యొక్క ఆదాయాన్ని దోచుకుంటుందన్నారు. అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు, టిడిపి జనసేన బిజెపి విజయనగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు లను శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్స్ మరియు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, కార్యదర్శులు, కాపు గంటి ప్రకాష్, డాక్టర్ కృష్ణ శాంతి, వి. రాజేష్, రవ్వా శ్రీనివాస్, నేతా విజ్వాని, అరుణ్ సుదాని సభ్యులు పాల్గొన్నారు.

### సీతం ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీ రామకృష్ణ పరమహంస 188వ జయంతి వేడుకలు

**విశాలాంధ్ర - విజయనగరం టౌన్ :** స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీ రామకృష్ణ పరమహంస 188వ జయంతి వేడుకలు కాలేజీ సెంట్రల్ లైబ్రరీలోని జరుపు కున్నారు. ఈ వేడుకని ఉద్దేశిస్తూ రామకృష్ణ పరమహంస జీవితంలో జరిగిన ముఖ్య సంఘటనలు వివేకానందుని జీవితంలో ముఖ్యమైన ఆత్మ జ్ఞానమును, అతని గొప్ప వ్యక్తిత్వ వికాసానికి ముఖ్య కారణం అయిన పరమహంస బోధ నలు కోసం అలాగే గురు శిష్యులు మధ్య ఉండే గౌరవ అనుభందం కోసం నేటి విద్యార్థులకు గురు ఆవశ్యకతను ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ద్వివేదుల రామమూర్తి తెలిపారు. అలాగే వైస్ ప్రిన్సిపల్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి చలపాక వెంకటలక్ష్మి ఈ కార్యక్రమాన్ని జరిపించినందుకు సీతం కళాశాల యాజమాన్యానికి మరియు ప్రిన్సిపాల్‌కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు , వైస్ ప్రిన్సిపల్ మెకానికల్ విభాగాధిపతి శ్రీమతి చలపాక వెంకటలక్ష్మి,ఇతర టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ విద్యార్థులు పాల్గొన్నారు.

### సచివాలయాలు, వాలంటీర్లు ఉండాలంటే జగన్ సీఎం అవ్వాలి

#### నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే పడకొండ అప్పలనాయుడు

**విశాలాంధ్ర - పూసపాటిరేగ :** సచివాలయాలు, వాలంటరీలు మనుగడ కొనసాగాలంటే కచ్చితంగా జగనే సీఎం నీ చేయాలని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలో మంగళవారం జగనన్న ఆసరా కార్యక్రమం నాలుగో విడత విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సంక్షేమ కార్యక్రమాలు యధాతథంగా కొనసాగాలంటే రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలోనే మీకు మంచి జరిగితేనే నాకు ఓటేయండి అని ధైర్యంగా చెప్పిన ఏకైక సీఎం జగన్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు మాట్లాడుతూ అధికార పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను చూడలేక అపోజిషన్ పార్టీని చంద్రబాబు నాయుడు, జనసేన విషం కక్కుతున్నారని. జనసేనకు ఓటు వేస్తే గెలిచిన ,గెలవకపోయినా ఆమె అమెరికా పోతుందని. నియోజకవర్గ ప్రజల జీవన విధానం గురించి ఆవిడకి ఎటువంటి అవగాహన లేదని ఓటు వేసే ముందు స్థానికరెవరో చూసుకుని ఓటు వేయాలని ఆయన పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు తో పాటు ఎమ్మెల్సీ సురేష్ బాబు బెల్లాన చంద్రశేఖర్ మండల పార్టీ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు జడ్పిటిసి, ఎంపీపీ ,వైస్ ఎంపీపీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర - గరివిడి :** గరివిడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి, కేక్ కట్ చేసినా అనంతరం గరివిడి మండలంలో వాలంటీర్లు, బూత్ కన్వీనర్లు మరియు కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ డిప్యూటీ కోఆర్డినేటర్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అనంతరం శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 26వ జాతర మహోత్సవ సందర్భంగా రూపొందించిన పాటను విడుదల చేశారు.ఈ సమావేశంలో చిన్న శ్రీను గారు మాట్లాడుతూ ?? దేశంలోనే మొట్టమొదటిసారిగా అధికారం చేపట్టినాటి నుంచి నుంచి నేటి వరకు రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ వాలంటీర్ సచివాలయం వ్యవస్థ ద్వార సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందించిన ఘనత సీఎం జగన్ గారిని తెలిపారు. వాలంటీర్లు, బూత్ కమిటీ సభ్యులందరూ గ్రామాలలో ప్రతి గడపకు వెళ్లే ఈ ప్రభుత్వంలో వారు పొందిన లబ్ధిని వివరించి సీఎం జగన్ గారిని గెలిపించి మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు వారి మద్దతు కోరాలని సూచించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దా బొత్స సందీప్, ఎంపీపీ ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు, జడ్పిటిసి వాకాడ శ్రీనివాసరావు, చీపురుపల్లి నియోజకవర్గం జెసిఎస్ ఇంచార్జ్ వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోసిన కృష్ణం నాయుడు, మండల జెసిఎస్ ఇంచార్జ్ పొన్నాడ కుమార్, మండలంలో గల ఇతర ముఖ్య నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు.

### పదో తరగతిలో శతశాతం పలితాలు సాధించాలి : డ్వామా పిడి రామచంద్రరావు

**విశాలాంధ్ర - సీతానగరం :** 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు శతశాతం పలితాలు సాధించడానికి ఉపాద్యాయ సిబ్బంది కష్టపడి పని చేయాలని, ఈ నెల 18 నుండి జరుగనున్న పరీక్షలకు విద్యార్థులను సిద్దంచేయాలని పాటశాల నోడల్ అధికారి, డ్వామా పిడి కెరామచంద్రరావు తెలిపారు. జాయింట్ కలెక్టర్ శోభిత ఆదేశాలు మేరకు మంగళవారం నిడగల్లు ఉన్నత పాటశాలను సందర్శించి రెండు గంటల పాటు పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు.పరీక్షలకు విద్యార్దులకు ఉండే భయాన్ని పోగొట్టి ,ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేకదృష్టి పెట్టి వారిలో కూడా మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈవిద్యాసంవత్సరములో తమ పాఠశాలనుంచి పదవతరగతి పరీక్షలకు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విద్యార్దులు కలిపి 60 మంది హాజరు కానున్నారని హెచ్ఎం శివ న్నాయుడు తెలిపారు.అందరూ ఉపాద్యాయ సిబ్బంది సహకారంతో మంచిఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఈనెల 18 నుండి జరగబోవు పరీక్షలను తమ విద్యార్థులు సీతానగరం ఉన్నత పాఠశాలలోను, జోగమ్మపేట ప్రతిభా కళాశాలలో పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారుల అదేశాలు,వారంవారం నోడల్ అధికారి డ్వామా పిడి సూచనలు మేరకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు.

### కేజీబీవీ పాఠశాలను సందర్శించిన జిల్లా సాల్ట్ జిల్లా కో ఆర్డినేటర్

**విశాలాంధ్ర - సీతానగరం :** మండలంలోని జోగమ్మపేట కేజీబీవీపాఠశాలను సాల్ట్ జిల్లా కో ఆర్డినేటర్ నాగరాజు, ఏఎంఓ శ్రీనివాసరావులు మంగళవారం సందర్శన చేసి పాఠశాలలో విధ్యాబ్యాసన పద్దతులు ద్వారా బోధన పద్ధతులు అవలంబిస్తున్న విధానం గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ టీచర్ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఈనెల 18నుండి జరుగనున్నపదోతరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని పాటశాల నోడల్ అధికారి, ఎంఈఓ సూరిదేముడు తెలిపారు.జాయింట్ కలెక్టర్ శోభిత ఆదేశాలుమేరకు మంగళవారంనాడు జోగమ్మపేటలోని కేజీబీవి పాఠశాలను సందర్శించి రెండు గంటలపాటు ఉండి పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్దులకు ఉండే పరీక్షలభయాన్ని పోగొట్టి ,ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిలో కూడా మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని సిబ్బందినిఆదేశించారు. ఈ విద్యాసంవత్సరంలో తమ పాఠశాల నుంచి పదవతరగతి పరీక్షలకు విద్యార్దులు కలిపి 43మంది హాజరు కానున్నారని ప్రిన్సిపాల్ జొన్నాడ సంధ్య తెలిపారు. ఉపాద్యాయ సిబ్బంది సహకారంతో మంచిఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఈనెల 18నుండి జరగబోవు పరీక్షలను తమ విద్యార్థులు సీతానగరం ఉన్నత పాఠశాలలోను, జోగమ్మపేట ప్రతిభా కళాశాలలో పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారుల అదేశాలు,వారంవారం నోడల్ అధికారయిన ఎంఈఓ సూచనలుమేరకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆయనతో పాటు ఎంఈఓ సూరిదేముడు,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా వైసీపీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర - సాలూరు టౌన్ :** బడుగు,బలహీన వర్గాల ప్రజల సంక్షేమాన్ని అందించడం కోసమే ఈ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించబడిందని ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర కొని యాడారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా పాలన కొనసాగిస్తున్న వైసీపీ పార్టీ 13 వసంతాలు పూర్తి చేసుకొని నేడు 14 వ వసంతం లోకి అడుగుపెట్టిన సందర్భంగా మంగళవారం సాలూరు పట్టణం బోసుబొమ్మ జంక్షన్ లో మరియు మంత్రి నివాసం వైసీపీ నాయకులు,కార్యకర్తలు నడుమ వైసీపీ జెండాను ఎగుర వేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నన్నారు. అనంతరం స్వీట్స్ ను అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా రాజన్నదొర గారు మాట్లాడుతూ ఆశయాలు అంబరాన్ని తాకితే ప్రజాదరణే పునాదిగా నిలుస్తుందని అన్నారు.వైఎస్సార్‌సీపీ ప్రతి ఒక్క పేద ప్రజలకు సంక్షేమాన్ని వారి సొంత ఇంటి కలను నెరవేరుస్తూ ఇచ్చిన మాట నిరూపించిందని అన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఇటువంటి సంక్షేమం కావాలని మళ్ళీ జగనన్నే కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్ పర్సన్ జై.దీప్తి, వంగపండు అప్పలనాయుడు, గొర్లే జగన్ మోహన్ రావు, హరి బాలాజీ, పాల్గొన్నారు.

### ప్రతీ ఒక్కరూ విధిగా ఓటుహక్కును వినియోగించుకోవాలి : సీడీపీఓ సత్యవతి

**విశాలాంధ్ర - సాలూరు రూరల్ :** 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు విధిగా ఓటుహక్కును వినియోగించు కోవాలని సాలూరు ప్రాజెక్టు ఐసిడియస్ సిడిపిఓ సత్యవతి అన్నారు. మంగళవారం స్థానిక మహిళా పాఠశాల ఆవరణలో అంగన్‌వాడీ ల ఆధ్వర్యంలో జరిగిన ఓటుహక్కు పై అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా ఆమె పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ ఓటు యొక్క విశిష్టతను తెలిపారు. నీ ఓటునీ భవిష్యత్ ని నిర్ణయిస్తుందన్నారు.ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనేది ఆయుధమన్నారు. భారతదేశం యొక్క ప్రజాస్వామ్య మూలాధారాలు ఎన్నికల ఫలితాలపై ఆధారపడి ఉంటా యన్నారు. మన శాసనసభలు మరియు పార్లమెంటులు ప్రజలచే, ప్రజల కొరకు ఎన్ను కోబడినవి. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పొందడం మన అందరి అదృష్టమని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం అని తెలిపారు. నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది ఓటు. అందుకే ఎవరూ ఓటు అనే విలువైన ఆయుధాన్ని వినియోగించుకోవాలన్నారు. మనం వేసే ఓటుతోనే నవసమాజ నిర్మాణం సాధ్య మవుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సూపర్‌వైజర్లు భారతి, రమణమ్మ, తిరుపతమ్మ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు బలగరాధ, శ్యామల, వరలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసరావు

**విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ :** మున్సిపల్ కమిషనర్‌గా కోన శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన పి.సింహాచలంకు గుంటూరు జిల్లా చీరాల మున్సిపాలిటీకి బదిలీ జరిగింది. సింహాచలం ఇటీవల విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి బదిలీపై ఫిబ్రవరి ఒకటో తేదీన ఇక్కడ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈయనను చీరాల మున్సిపాలిటీకి ప్రభుత్వం బదిలీ చేసింది. శ్రీనివాసరావు నిడదవోలులో మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో డిప్యూటేషన్ పై ఇక్కడ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు కు ఇంజనీరింగ్, పరిపాలన, పట్టణం ప్రణాళిక, రెవెన్యూ విభాగాల అధికారులు లు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

### నెల్లికెక్కువలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం :** గుమ్మలక్ష్మీపురం మండలం, నెల్లి కెక్కువ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లికెక్కువ గ్రామ చుట్టుపక్కలకు సంబంధించిన గిరిజన ప్రజలు హాజరై జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య సలహాలను సూచనలను తీసుకున్నారు. అలాగే ఈ శిబిరంలో తాడికొండ, రేగిడి, దుద్దుకలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం. బుద్దేశ్వరరావ్ తో పాటు వైద్యులు అభిలాష పలువురు వైద్యులు గిరిజన ప్రజలకు సేవలను అందించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో జి. జగదీష్ కుమార్, పలువురు అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు

#### ఎమ్మెల్యే కళావతి

**విశాలాంధ్ర - సీతంపేట :** మండలం ఐటీడీఏ గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో వైఎస్ఆర్ చేయూత పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాలకొండ శాసన సభ్యురాలు విశ్వాస రాయి కళావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వం అందిస్తుందనిమహిళ బాగుంటే కుటుంబం బాగుంటుంది. కుటుంబం బాగుంటే ప్రాంతం బాగుంటుంది. ప్రాంతం బాగుంటే రాష్ట్రం బాగుంటుంది' అని నమ్మిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటినుంచీ అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధి కోసం వివిధ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.లక్షలాది మంది మహిళలకు ఆర్థికంగా ఆసరా అందిస్తూ వ్యాపారాలు, చేతివృత్తులు, చిన్నపాటి పరిశ్రమల వైపు చేయిపట్టి నడిపిస్తున్నారు. ఈ మహాయజ్ఞంలో భాగంగా గురువారం వైఎస్సార్ చేయూత పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళల జీవనోపాధుల నిమిత్తం ఒక్కొక్కరికీ రూ.18,750 చొప్పున నాలుగో విడత ఆర్థిక సాయం అందజేసామన్నారు. మండలంలో 4వ విడత అందించే మొత్తంలో ఒక్కొక్క మహిళలకు రూ.75 వేల సాయం అందించినట్టవుతుందని, 4వ విడతగా అందించే రూ.8.20 కోట్లతో కలిపి ఇప్పటివరకు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో మన సీతంపేట మండలానికి ఈ ఒక్క పథకం ద్వారానే రూ.33.31 కోట్ల అందించినట్లు అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 45 - 60 ఏళ్ల మధ్య వయసు గల 26,98,931 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు నాలుగో విడత వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.18,750 చొప్పున నగదు అందుకోనున్నారు అని తెలిపారు.

### పోషణ పక్వడ పక్షోత్సవాలు అన్ని చోట్లా సమర్థవంతంగా నిర్వహించాలి

**విశాలాంధ్ర కురుపాం :** పోషణ పక్వడా పక్షోత్సవాలను అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సమర్థ వంతంగా నిర్వహించాలని కురుపాం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిని కె.విజియ గౌరి అన్నారు. మంగళవారం ప్రోజెక్ట్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన నిర్వహించారు.. ముఖ్యంగా మార్చి 9 నుండి 23 వ తేది వరకు ప్రతి రోజూ కార్యక్రమాలు చెయ్యాలని అంగన్వాడి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. గర్భవతులకు బాలింతలకు కిషోరి బాలికలకు పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని పిల్లల్లో మేధాశక్తి మరియు చురుకుదనం పెంపొందించే విధంగా చేయటం గ్రామంలో అన్ని శాఖల ఉద్యోగులతో కలిసి సమన్వయంతో పని చేస్తూ గ్రామంలోని పిల్లలందరికీ ఆటపాటలతో కూడిన విద్య మరియు ఆహారపు అలవాట్లు పెంపొందించే విధంగా గ్రామాల్లో కృషి చేయాలని ఈ కార్యక్రమంలో భాగంగా తెలియజేయడం జరిగింది. ముందుగా హుకుంపేట గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం పై ర్యాలీ మానవహారం ద్వారా అవగాహన చేయటం జరిగింది.

## ఎన్నికల నిబంధనలు తెలుసుకోవాలి

**విశాలాంధ్ర - పార్వతీపురం :** పార్వతీపురం మన్యం జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించుటకు ప్రతీ ఒక్కరు ఎన్నికల నియమనిబంధనలు తెలుసు కోవావాలని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక తెలిపారు. ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసి ఎన్నికల సమయంలో పాటించాల్సిన విధివి ధానాలను వివరించారు. నామినేషన్లు దాఖలు చేయునపుడు నామినేషనుపత్రాలతో పాటు అందించవలసిన పత్రాలు, ఎన్నికల సమయంలో ప్రవర్తనా నియమావళి, ఎన్నికల ఖర్చు, ప్రచారం కొరకు అనుమతులు, ఎలక్ట్రానిక్ ఓటంగు మిషన్లు, పోస్టలు బ్యాలెట్, ఇంటి వద్ద ఓటింగు, ఎన్నికల సమయంలో చేయవలసినపనులు, చేయకూడని పనులపై అవగాహన కల్పిస్తూ సదస్సును నిర్వహించారు. వికలాంగులకు, 85 సంవత్సరాలు దాటి పోలింగు కేంద్రానికి రాలేనివృద్ధులకు ఇంటివద్దఓటు వేసుకొనే సదుపాయం కల్పించడం జరుగుతుందని, దానికి ముందుగా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రచారానికి సంబంధించి వాహనాలు, లౌడ్ స్పీకర్లకు, సమావేశాలు, ఊరేగింపులకు ముందుగా అనుమతి తీసుకోవాలని జాయింటు కలెక్టరు తెలిపారు. ఎయిడ్ న్యూస్, ప్రకటనలను మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి) పర్య వేక్షిస్తుందని చెప్పారు. పెయిడ్ న్యూస్ రాయడం వలన పోటీలో ఉన్న అభ్యర్థి వ్యయ ఖాతాలో ఆ విలువను జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

### పేదల పక్షపాతి సీఎం జగన్ : ఎమ్మెల్యే కడుబండి

**విశాలాంధ్ర - వేపాడ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని అందుకే ప్రతి సంక్షేమ పథకం పేదలకే అందిస్తున్న గొప్ప మనసున్న మారాజు అని ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన మండలంలోని 211 మంది నిరుపేదలకు ఇళ్ళస్థల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లడుతూ ఇళ్లులు మంజూరు చేయడమే కాకుండా ఇళ్ల స్థల పట్టాలు కూడా అందించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ముఖ్యంగా ప్రతి ఇంటికి మహిళలే మహారానులని ఇంటిని సమర్థవంతంగా నడిపించగల సత్తా మహిళల స్వంతమని అందుకే ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరు మీద మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వైసీపీ పాలనలో ప్రతి ఇంటికి మేలు చేయడం జరిగిందనీ, అలా మేలు జరిగి ఉంటేనే ఓట్లు వేసి గెలిపించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి కోరినట్లు ఆయనను సీఎం గా మరోసారి గెలిపించాలంటే ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెడ్పీటీసీలు దొగ్గసత్యవంతుడు, ఎస్ అప్పారావు, ఏఎంసి చైర్ పర్సన్ కస్తూరి, ఎంపిడిఓ నిశ్చల,తహసిల్దార్ సత్యం, ఉప తహసిల్దార్ సన్యాసి నాయుడు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,మహిళలు సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాలయ చతుర్ధ వార్షికోత్సవం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని వావిలపాడు గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ ఆలయ చతుర్ధ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చిట్టావఝ్జల బాపేశ్వరరావు( బుజ్జి) ఆధ్వర్యంలో ఉదయం నుంచి దూపదీప నైవేద్యాలతో పాటు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ హాజరై శ్రీకృష్ణుని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల మాజీ ఎంపీపీ దాసరిలక్ష్మి మండల ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణ మూర్తి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, గుంటపల్లి దేముడు నాయుడు, బాజంకి మహేష్, రంది మహేష్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమం, అభివృద్ధి వైసీపీ ధ్యేయం: ఉపముఖ్యమంత్రి రాజన్న దొర

విశాలాంధ్ర - సాలూరు టౌన్ : మహిళా సంక్షేమ, అభివృద్ధి ధ్యేయంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర కొనియాడారు. సాలూరు పట్టణం పురపాలక సంఘం కార్యాలయంలో వై.యస్.ఆర్ చేయూత 4 వ విడత పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉప ముఖ్య మంత్రి పీడిక రాజన్న దొర పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఆనాడు ఏదైతే హామీ ఇచ్చారో మహిళలకు ఈనాడు అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్ మహిళల ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ వారి పట్ల ప్రజా సేవకుడిగా నిలిచారు అని తెలియజేశారు. 2014 అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ 600 హామీలు ఇచ్చిన ఒక్కటి కూడా నెరవేర్చకుండా మహి ళలను, ప్రజలను మోసం చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. బాబు వస్తే ఇంటికొక జాబు ఇస్తా అని అన్నారు. ఎవరికైనా ఇంటికి ఒక జాబ్ ఇచ్చారా అని ప్రశ్నించారు.? రైతుకు రుణ మాఫీ చేస్తానన్నారు రుణమాఫీ చేశారా.? పొదుపు సంఘాలకు రుణమాఫీ చేశారా.? ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మోసాలు చంద్రబాబు నాయుడు ఉన్నాయని అధికారం లోకి రావాలని ప్రజలకు ఇలా మోస పూరి తమైన సంక్షేమ ఫలాలు చెప్పి అధికారులకు వచ్చాక వారిని పట్టించుకోకుండా వారే దోచుకో వడానికి చూస్తారు అని అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో బడుగు,బలహీన వర్గాలు పేద ప్రజలకు ఏమైనా మేలు చేశారా.పేద ప్రజలను అనగదొక్కాలి అని ఆలోచనలో తెలుగుదేశం పార్టీ ఉంటుందని వారికి మంచి ,చెడులతో సంబంధం లేదని మంత్రి రాజన్న విమర్శించారు. ఎందుకంటే పొత్తులతో వస్తు న్నారు మోసగాళ్లు, వేసగాళ్లు వారి మాటలు నమ్మి మీరు దొంగలకు ఓటు వేయొద్దని మీకు రాక్షస రాజ్యం వద్దు, రామరాజ్యానికి ఓటు వేయండి అందరూ మేల్కోండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పుర అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, ఉపాధ్యక్షురాలు దీప్తి, వంగ పండు అప్పలనాయుడు, పట్టణ అధ్యక్షులు సూరిబాబు, కౌన్సిలర్ గిరి రఘు, రాపాక మాధవరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నవాణి, మెప్మా సీఎంపుష్ప, పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - బొబ్బిలి : ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 13వసంతాలు పూర్తి చేసుకొని 14వ వసంతంలో అడుగుపెట్టిన సందర్భంగా పట్టణంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణములో గల అమ్మిగారి కోనేరు గట్టు వద్ద ఉన్న దివంగత మహానేత డా.వై.యస్.రాజశేఖరరెడ్డి విగ్ర హానికి ఎమ్మెల్యే శంబంగి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారుబిఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలుకు వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన 5 సంవత్సరాల కాలవ్యవధిలో మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు చేసి దేశంలో అత్యుత్తమ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారాని కొనియాడారు.

**సుదీర్ఘ పాదయాత్ర చేసిన సీఎం జగన్ ...**

తండ్రి బాటలో నడుస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా సుదీర్ఘ పాదయాత్ర చేసి, ప్రజలలో మమేకం అయిన సీఎం జగన్మోహన్ రెడ్డి 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 151 ఎమ్మెల్యే సీట్లు, 22 ఎంపీ సీట్లను గెలుచుకుని ప్రభంజనం సృష్టించారు అని తెలియజేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకై వైసీపీ ఆవిర్భావం దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్ రాజశేఖరరెడ్డి మరణా నంతరం పలు సంఘటనల నేపథ్యంలో ఆయన ఆశయాల సాధనే ధ్యేయంగా మార్చి 12, 2011న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్థాపించారు అని పేర్కొన్నారు.ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని... పార్టీని నడిపించిన సీఎం జగన్ 2011 మార్చి 12 వ తేదీన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన తరు వాత జరిగిన ఉప ఎన్నికల్లో 18 అసెంబ్లీ స్థానాలకు గాను 15 చోట్ల, రెండు లోక్ సభ స్థానాలను వైసీపీ కైవసం చేసుకుంది.అప్పటి నుండి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీని ముందుకు నడిపించిన వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఎట్టకేలకు అధికారం చేపట్టి జనరంజక పాలన సాగిస్తున్నారని అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జెసిఎస్ కన్వీనర్ శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోళగాని రమాదేవి,చిలికాని మురళీకృష్ణ, ఎంపీపీ శంబంగి లక్ష్మీ,జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వన్ స్టేషన్ - వన్ ప్రొడక్ట్ స్థాల్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ

విశాలాంధ్ర - బెలగాం : వన్ స్టేషన్ - వన్ ప్రొడక్ట్ స్టాల్ ను భారత జాతికి ప్రధాని నరేంద్ర మోడీ అంకితం చేశారు. మంగళవారం గుజరాత్ లోని అహమ్మదాబాద్ లో ప్రధాని మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభిస్తున్న వన్ స్టేషన్ - వన్ ప్రోడక్ట్ స్టాల్ కార్యక్రమాన్ని పార్వతీపురం (బెలగాం) రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వర్చువల్ విధానంలో రైల్వే శాఖాధికారులు ఏర్పాట్లు చేశారు. వికసిత భారత్-నవ నిర్మాణ్ లలో భాగంగా సుమారు 11లక్షల కోట్లతో రైల్వే వ్యవస్థ ఆధునీకరణ పనులకు కేటాయించడం జరిగిందని భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. భారతదేశంలో రైల్వే వ్యవస్థ చాలా పటిష్టమైనదని ప్రధాని అన్నారు. ఫిబ్రవరి 26వ తేదీన 85 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేసామని వెల్లడించారు. వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ ముఖ్య ఉద్దేశ్యం స్వదేశీ ఉత్పత్తుల వినియోగం పెరగాలని, విదేశీ వస్తు వినియోగం తగ్గించాలని అన్నారు. స్వదేశీ వస్తువుల వినియోగం వలన ఆరోగ్యకరమైన భారతదేశాన్ని చూడవచ్చని ప్రధాని ఆకాంక్షించారు. వస్తు వినియోగం పెరగాలంటే, కొనుగోలు శక్తి పెరగాలని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వాలపైన ఉన్నదని ప్రధాని పేర్కొన్నారు. గడచిన పది సంవత్సరాలలో భారత రైల్వే వ్యవస్థని ప్రపంచ స్థాయికి తీసుకు వెళ్లడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేశంలో 504 రైల్వే స్టేషన్ లను ఆధునీకరణ చేయడం జరిగిందని, ప్రతీ రైల్వే స్టేషను ఒకే మాదిరిగా ఉండాలని, ఎప్పుడు రైల్వే స్టేషన్లు పరిశుభ్రం ఉండేలా చూసుకోవాల్సిన భాద్యత అందరిపై ఉందని ప్రధాని సూచించారు. రైల్వే వ్యవస్థలో లోకోషెడ్స్, కమ్యూనికేషన్ వ్యవస్థ, రైల్వే లైన్లను అద్భుతంగా మెరుగుపరిచామని, రైల్వే సిగ్నల్ వ్యవస్థ ను బలోపేతం చేసామని మోడీ తెలిపారు. దేశంలోని ప్రతీ రాష్ట్రంలోనూ వందే భారత్ రైళ్ళను ప్రవేశపెట్టామని, మానవ రహిత సిగ్నల్ కమ్యూనికేషన్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రధాని వివరించారు. ముఖ్యంగా రవాణా వ్యవస్థను పటిష్టం చేసి రైల్వేకు ఆదాయం పెంచడం జరిగిందని మోడీ తెలిపారు. ఆటోమెటిక్ రైల్వే స్టాపింగ్ వ్యవస్థ వల్ల ప్రమాదాలు నివారించవచ్చని ప్రధాని అభిప్రాయపడ్డారు. పార్వతీపురం జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ మహేంద్ర కుమార్ మాట్లాడుతూ గిరిజనుల ఉత్పత్తులను దేశంలోని అన్ని ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రధాని మోడీ చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రతీ సంవత్సరం గిరిజనులు పండించిన పంటలకు మద్దత్తు ధరలను కల్పిస్తూ, సంక్షేమ ఫలాలను గిరిజనులకు అందిస్తున్నారని పేర్కొన్నారు. మునిసిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి మాట్లాడుతూ ఎన్నో వేల కోట్లతో వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ స్టాల్ ను జాతికి అంకితం చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాని మోడీ నూతనశకాన్ని స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే చీఫ్ ఇంజనీర్ అశోక్ కుమార్, ఎఐడిఎన్ డాక్టర్ సాలూరు మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైల్వే సౌకర్యాల కల్పన : ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్

విశాలాంధ్ర - విజయ నగరం టౌన్ : విశాఖ - భువనేశ్వర్ మధ్య కొత్తగా ఏర్పాటు చేసిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు స్థానిక రైల్వేస్టేషన్‌లో మంగళవారం ఘనస్వాగతం లభించింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ యీ రైలును వర్చ్యువల్‌గా ప్రారంభించగా విశాఖ నుంచి విజయనగరం స్టేషన్‌కు యీ రైలు ఉదయం 10.37 గంటలకు చేరుకుంది. విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, శాసనమండలి సభ్యులు పెన్మత్స సురేష్‌బాబు, రఘువర్మ, రైల్వే అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్‌లో ఒన్ స్టేషన్ - ఒన్ ప్రొడక్ట్ కార్యక్రమాన్ని కూడా ఎం.పి. ప్రారంభించారు. ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి సహకారంతో విజయనగరం జిల్లాలో గత ఐదేళ్ల కాలంలో పెద్ద ఎత్తున రైల్వే వసతులు కల్పించామని చెప్పారు. కేంద్ర రైల్వే మంత్రి, రైల్వే అధికారులను కలసి విన్నవించిన ఫలితంగా చీపురుపల్లిలో రైల్వే పైవంతెన రూ.13 కోట్లతో నిర్మాణం పూర్తికావచ్చిందని, రూ.3 కోట్లతో పాదచారుల వంతెన కూడా మంజూరయ్యిందన్నారు. తన నియోజకవర్గ పరిధిలో 9 అండర్‌పాస్‌లు కూడా మంజూరయ్యాయన్నారు. విజయనగరం, చీపురుపల్లి, బొబ్బిలి రైల్వేస్టేషన్ల ఆదునీకరణ పనులు కూడా చేపట్టడం జరిగిందన్నారు. విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటు కోసం కేంద్రం సుముఖంగా వుందని, అనువైన స్థలం కేటాయిస్తే వెంటనే ఏర్పాటు చేస్తామని రైల్వే మంత్రి చెప్పారని పేర్కొన్నారు. పరిపాలన రాజధానిగా విశాఖ వచ్చే అవకాశం వున్నందున రైల్వేజోన్ కూడా విశాఖలో ఏర్పాటయితే సబబుగా వుంటుందన్నారు. బి.జె.పి. జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శ్రీను, కుసుమంచి సుబ్బారావు, శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైసిపి 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - గజపతినగరం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ను గజపతి నగరం ఎమ్మెల్యే అప్పల నరసయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ముందుగా పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని అన్నారు తమ పార్టీ ప్రజా సంక్షేమమే ఎజెండాగా పాలన కొన సాగిస్తున్నామన్నారు వచ్చే ఎన్నికల్లో విజయం తమదే అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు పార్టీ నాయకులు బెల్లాన త్రినాధ రావు బూడి వెంకటరావు మండల సురేష్ కర్రి రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మంగళవారం కొత్తవలస క్యాంపు కార్యాలయం వద్ద ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పార్టీ జెండా ఎగరవేశారు. దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఫోటోకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో జీసీసీ చైర్మన్ స్వాతి రాణి, జెడ్పిటీసీ నెక్కల శ్రీదేవి, ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, స్థానిక నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో శతశాతం ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర - సీతానగరం : ఈ నెల 18 నుండి జరుగనున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని పాటశాల నోడల్ అధికారి, ఎంపిడిఓ ఎం.ఈశ్వర రావు తెలిపారు. జాయింట్ కలెక్టర్ శోభిత అదేశాలుమేరకు మంగళవారంనాడు జోగమ్మపేటలోని సాంఘీక సంక్షేమశాఖ గురుకులపాఠశాలను సందర్శించి రెండు గంటలపాటు ఉండి పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్దులకు ఉండే పరీక్షలభయాన్ని పోగొట్టి, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిలో కూడా మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని సిబ్బందినిఆదేశించారు. ఈ విద్యాసంవత్సరంలో తమ పాఠశాలనుంచి పదవతరగతి పరీక్షలకు విద్యార్దులు కలిపి 69మంది హాజరు కానున్నారని ప్రిన్సిపాల్ ఈశ్వర రావు తెలిపారు. ఉపాధ్యాయ సిబ్బంది సహకారంతో మంచిఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈనెల 18నుండి జరగబోవు పరీక్షలను తమ విధ్యార్థులు సీతానగరం ఉన్నత పాఠశాలలోను, జోగమ్మపేట ప్రతిభా కళాశాలలో పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారుల అదేశాలు, వారంవారం నోడల్ అధికారయిన ఎంపిడిఒ సూచనలు మేరకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆయనతో పాటు ఎంఈఓ సూరిదేముడు, పరిపాలన అధికారి ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతిష ఘనాపాటి భమిడిపాటి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రముఖ జ్యోతిష్యులు, విజయ నగరం జిల్లా బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు, బ్రహ్మశ్రీ భమిడిపాటి రామ్ కుమార్ శర్మ కు జ్యోతిష శిరోమణి అవార్డు, అందుకున్నారు, ఈనెల పదో తేదీన హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆర్యన్ ఆస్ట్రాలజీ రీసెర్చ్ సెంటర్ ఫౌండర్ డాక్టర్ సి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భమిడిపాటి రామ్ కుమార్ శర్మకు జ్యోతిష శిరోమణి అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో జిల్లా బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభను ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సేవ సంఘముల సమాఖ్య అధ్యక్షులు టీవి శ్రీనివాస్ మాట్లాడుతూ ,విజయనగరం జిల్లా చుట్టూ పక్కల గ్రామాల్లో వివిధ ప్రాంతాల్లో పురోహితం, జ్యోతిష్యంతో పాటు ఉచితంగా ఉపనయనాలు చేస్తూ బ్రాహ్మణ కుటుంబాలకు ఆత్మీయుడుగా మంచి గుర్తింపు పొందారు రామ్ కుమార్ శర్మ, ఆయనకు ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు,బ్రాహ్మణ కుటుంబాలలో వివాహానికి ముందు చేసే అత్యంత కీలకమైన కార్యక్రమం ఉపనయనం. వారి జీవితాల్లో ఆధ్యాత్మికంగా, వైదికంగా మలుపులు తిప్పే కార్యక్రమం ఉపనయనమని, అయితే ఈ కార్యక్రమం, నేటి రోజుల్లో చాలా ఖర్చుతో కూడు కున్నదిగా మారిపోయిందని. పేద బ్రాహ్మణులు ఉపనయనం పేరు తలుచుకుంటేనే, ఖర్చులు చూసి భయపడిపోతున్నారని. అటువంటి ఖర్చుతోకూడిన ఉపనయనం ఉచితంగా చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు రామ్ కుమార్ శర్మ, ఆయ నకు ఇంకా మంచి అవార్డులు రావాలని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్రాహ్మణ, అర్చక పురోహిత సంఘాలు రామ్ కుమార్ శర్మకు శాలువాలు కప్పి పూల దండలు, బోకేలతో శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాతే మహిళలకు గుర్తింపు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తరువాతే మహిళలకు గుర్తింపు వచ్చిందని,తెలుగు మహిళా కమిటీ సభ్యులు ప్రసాదుల కనకమహాలక్ష్మి, సువ్వారి అనురాధ బేగం అన్నారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయ లక్ష్మి గజపతి రాజు సూచన మేరకు తెలుగు మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం 5, 6, 7వ డివిజన్ లకు సంబంధించి దాసన్నపేటలో ప్రసాదుల కనకమహాలక్ష్మి గారి ఇంటి వద్ద "డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశము" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారని, చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం, తరువాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొట్ట మొదటి సారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేసారని, గ్యాస్ కనెక్షన్లు వంటివి ఇచ్చారని తెలిపారు. ఇటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం జనసేన పార్టీలు ఉమ్మడిగా ప్రకటించిన "కలలకు రెక్కలు" అనే సరికొత్త పథకం గురించి చెబుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం తెలిపారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు వంటివి విపరీతంగా పెరిగాయని, మహిళలకు రక్షణ కల్పించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. అందుచేత మహిళలకు రక్షణ కల్పించి వారిని అన్ని రంగాలలో ముందుకు నడిపించే విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు అందుకు మనమంతా ఆయన్ని ముఖ్యమంత్రిని చేసేందుకు పనిచేయాలన్నారు. విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు కి మీరంతా మద్దతు తెలుపుతూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా కమిటీ సభ్యులు పత్తిగిల్లి సూర్యకుమారి, కంది శమంతకమణి, చింతల వీర లక్ష్మి, రౌతు పద్మ, పద్మలత, సియ్యదుల ఝాన్సీ, వెలిచేటి మణికుమారి, పి.లక్ష్మి పాల్గొన్నారు.

## యాదవులకు చట్టసభల్లో అవకాశం కల్పించాలి

విశాలాంధ్ర - చీపురుపల్లి : విజయనగరం జిల్లాలో 2.50 లక్షల ఓట్లు ఉన్న యాదవులకు రానున్న పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని యాదవ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సాయికిరణ్ యాదవ్ డిమాండ్ చేశారు. చీపురుపల్లిలో తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జునను తన నివాసం వద్ద కలసి యాదవ సంఘం ప్రతినిదులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నేత సాయి కిరణ్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా ఏర్పాటై 46 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు జిల్లాలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలుగా ఏ పార్టీ కూడా ఒకసారి ఒకరికి అవకాశం కల్పించలేదన్నారు. జనాభా ప్రాతిపదికన ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులకు అవకాశం కల్పించడం లేదన్నారు. ప్రధానంగా విజయనగరం నియోజవర్గంలో 55 వేల మంది యాదవ ఓటర్లు ఉన్నారని ఆ సీటును తెలుగుదేశం పార్టీ యాదవ కులస్తులకు కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలుపొందుతామన్నారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ యాదవ సోదరులు ఇచ్చిన వినతి పత్రం ను అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు దృష్టిలో పెడతాను అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎం మోడల్‌తో ఏడాదంతా ఆదాయమే : రమాప్రభ

విశాలాంధ్ర - పాచిపెంట : రైతులకు సంవత్సరం పొడవునా ఆదాయం వచ్చే విధంగా మోడల్స్ ను అభివృద్ధి పరచాలని ముఖ్యంగా ఏటిఎం మోడల్ లను రైతులకు తెలియజేసి ఆరోగ్యవంతమైన కూర గాయలు పండించే విధంగా రైతులను ప్రోత్స హించాలని రైతు సాధికారిక సంస్థ పార్వతీపురం మన్యం మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల కన్సల్టెంట్ కె రమాప్రభ అన్నారు. అమ్మ వలస కొత్తవలస గోగాడవలస గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్ కి నవధాన్యాలను సిద్ధం చేసి నవధాన్యాల ఉపయోగాలు రైతులకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు వ్యవసాయ అధికారి కే తిరుపతిలో మాట్లాడుతూ కనీసం స్థానిక అవసరాలను తీర్చే విధంగా ఆరోగ్యవంతమైన కూరగాయలను అందించడానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రయత్నించాలని తెలిపారు. 550 మట్టి నమూనాల సేకరణ లక్ష్యం: ప్రస్తుత రబీ సీజన్లో ఒక్కో రైతు భరోసా కేంద్రం పరిధిలో 35 మట్టి నమూనాల చొప్పున 550 మట్టి నమూనాలు సేకరణ చేసి నెలాఖరులోగా పరీక్ష కేంద్రాలకు పంపించే ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు రైతు భరోసా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు మట్టి నమూనాల విశ్లేషణ ఫలితాల ఆధారంగా ఎరువులు వాడినట్లయితే పంటకు సమతుల పోషకాలు అందుతాయని నేల కూడా పాడవకుండా ఉంటుందని తెలిపారు ఇప్పటివరకు 185 మట్టి నమూనాల సేకరణ పూర్తయిందని తెలిపారు.

## టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురానున్నట్లు మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వెల్లడించారు. ఎస్.కోట మండలం పోతనపల్లి గ్రామంలో క్లస్టర్-3 ఇంచార్జ్ రెడ్డి వెంకన్న, యూనిట్ ఇంచార్జ్ కూనిరెడ్డి రాము ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీలకు 50 సవంత్సరాలకే పెన్షన్ అమలు చేస్తాం, అలాగే పెన్షన్ ను నెలకు రూ.4 వేలకు పెంచుతామని తెలిపారు. బీసీలపై దాడులు, దౌర్జన్యాల నుండి రక్షణ కోసం "ప్రత్యేక రక్షణ చట్టం" తీసుకొస్తామని, సామాజిక న్యాయ పరిశీలనకు కమిటీ ఏర్పాటు చేసి హక్కులు కాపాడుతామన్నారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ. లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తాం, వైసీపీ ప్రభుత్వం 75000 కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కోసమే వినియోగించేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ ను వైసీపీ ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించి,16,800 పదవులు దూరం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లు పునరుద్దరిస్తాం. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రం పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జిఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, సీనియర్ మహిళా నేత బిశెట్టి అరుణ, క్లస్టర్ ఇంచార్జ్ కాపుగంటి వాసు, యూనిట్ ఇంచార్జ్ కూనిరెడ్డి రాము, మాజీ సర్పంచ్ సత్యం మాస్టర్,సంతగైరమ్మపేట గోగాడ అప్పల సత్యం,బోనంగి జ్యోతి,ఐటీడీపీ చక్క కిరణ్,నియోజకవర్గ అధ్యక్షులు అనకాపల్లి చెల్లయ్య,తెలుగు యువత అధ్యక్షులు వాకాడ భరత్,యూనిట్ ఇంచార్జ్ లగుడు తిరుపతి,బండారు సతీష్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుమ్మడి గణేష్,బూత్ ఇంచార్జ్ కాళ్ల నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు,కూనిరెడ్డి ముత్యాల నాయుడు, పైల శ్రీను, బూసరి ఎరనాయుడు, పూడి గౌరీనాయుడు జనసేన, బీజేపీ నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు భారతరత్న అవార్డు ఇవ్వాలి



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం 56 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలు త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములుకు 'భారతరత్న' అవార్డు ప్రకటించాలని ప్రముఖ న్యాయవాది, సంఘసేవకుడు బొడ్డు సత్యనారాయణ అన్నారు. మంగళవారం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద అమరజీవి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో న్యాయవాది బొడ్డు సత్యనారాయణకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని సభికులకు తెలియజేసారు. సంఘం అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ వద్ద 56 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం కార్యదర్శి సముద్రాల నాగరాజు మాట్లాడుతూ బొడ్డు సత్యనారాయణ సేవలను కొనియాడారు.సీనియర్ జర్నలిస్ట్ భరద్వాజ చక్రవర్తి సన్మాన పాత్రను చదివి వినిపించారు. అనంతరం పట్టణంలోని పలు సేవాసంఘాలు సభ్యులు న్యాయవాది సత్యనారాయణను సన్మా నించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి డిమ్స్ రాజు, దాలయ్య శెట్టి, వెత్సా సత్యనారాయణ, మండవిల్లి వెంకటరాజు, ఆకి సూర్యప్రకాష్, ఏడుకొండలు, రాంజీ,ఏ.వి.కృష్ణారావు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకదృష్టి : ఏఓ అవినాష్

విశాలాంధ్ర - సీతానగరం : ఈనెల 18నుండి జరుగనున్న పదవతరగతి పరీక్షలలో విద్యా ర్థులు శతశాతం పలితాలు సాధించడానికి ప్రత్యేకశ్రద్ధ తీసుకోవడంతో పాటు వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని దత్తత అధికారి, మండల వ్యవసా యాధికారి ఎస్ అవినాష్ పిలుపునిచ్చారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ శోభిత అదేశాలు మేరకు గాదెలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి రెండు గంటల పాటు పదో తరగతి విద్యార్థులతో, హెచ్‌ఎం మూడడ్ల శంకరరావుతో ఉపాధ్యాయ సిబ్బందితో పలుఅంశాలపై మాట్లాడారు. ఉపాధ్యాయ సిబ్బంది ప్రణాళికబద్ధంగా చదివించి ఈయేడాది మంచి ఫలితాలు వచ్చేలా కృషిచేయాలని తెలిపారు. జిల్లా అధికారులు, మండలఅధికారుల అదేశాలు మేరకు వారిచ్చిన సూచనలు, లిప్ వంటి విధానాలతో విద్యాబోధన చేయటం ద్వారా శతశాతం ఫలితాలు సాధిస్తామని ధీమాను హెచ్ ఎం మూడడ్ల శంకరరావు వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది అంతా కలిసికట్టుగా ఉండి వారి సహకారంతో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 18 నుండి జరగబోవు పరీక్షలకు సంబంధించి జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మ అదేశాలు మేరకు హల్ టిక్కెట్లను కూడా డౌన్ లోడ్ చేసి అందజేసినట్లు తెలిపారు.

## ఈనెల16న చెరకుగానుగ ముగింపు

విశాలాంధ్ర - పార్వతీపురం : సంకిలిఈఐడీ ప్యారీ చక్కెర కర్మాగారం 2023-24 చెరకు గానుగను ఈనెల 16న ముగించనున్నట్లు కర్మాగారం అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ పట్టాభి రామిరెడ్డి, చెరకు అభివృద్ధి జిఎం జె. రాజేంద్రన్, హెచ్‌ఆర్ మేనేజర్ మురళీకృష్ణ, ఫైనాన్స్ మేనేజర్ శ్యామ్ కుమారులు తెలిపారు. మంగళవారంనాడు వారు ఒకప్రకటనను విడుదల చేశారు. ఇంత వరకు కర్మాగారంలో 3.72 లక్షల టన్నుల చెరకును గానుగాడామని, ముగింపు సమయానికి 3.87 లక్షలు పూర్తిచేస్తామన్నారు.అక్టోబరు 31న కర్మాగారంలో చెరకు క్రషింగ్ ను ప్రారంభించామని, కర్మాగారం పరిధిలో 2.90 లక్షల టన్నులు, బొబ్బిలి జోన్ పరిదిలో 91 వేయి, భీమసింగి ద్వారా 6,632 టన్నుల చెరకు వచ్చిందన్నారు. క్రషింగ్ లక్ష్యం నాలుగు లక్షల టన్నులు కాగా 13 వేలు తగ్గిందన్నారు. 10 వేల ఎకరాల్లో రైతులు పంట వేసినట్లు తెలిపారు. ఈ ఏడాది రికవరీ 9.24 శాతం నమోదైనట్లు వివరించారు. చెరకు సాగు విస్తీర్ణం పెంచాలని కోరారు.

## కిడ్నీ బాధితులకు బ్యాటరీ సైకిల్ అందించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : నడవలేని స్థితిలో ఉన్న కిడ్నీ బాధితులకు బ్యాటరీ సైకిల్ ను శృంగవరపుకోట మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పాలవలస గణేష్ మంగళవారం అందించారు. వివరాలిలా ఉన్నాయి. స్థానిక ఎస్టి కాలనీలో నడవలేని స్థితిలో ఉన్న కిడ్నీ బాధితుడు గొర్రె నారాయణరావుకు బ్యాటరీ సైకిల్ ను గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాస్టర్ మాట్లాడుతూ బాధితులు నారాయణరావు గత కొద్ది ఏళ్లుగా రెండు కిడ్నీలు చెడిపోయి చాలా ఇబ్బందులు పడుతు న్నాడని, కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందన్నారు. నారాయణరావు బయటకు వెళ్లి తన పని తను చేసుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ గొర్లె దేవుడు, గ్రామ యువత సన్యాసిరావు, గణేష్, గురుమూర్తి, సన్యాసపడు మాట్లాడుతూ ఎంతో బాగుందని ఈ కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని కోరారు.

## అంగన్వాడీల సమస్యలపై నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - సాలూరు టౌన్ : అంగన్వాడీల సేవలను గుర్తించి క్రమ బద్ధీకరణ చెయ్యాలి రాష్ట్ర అంగ న్వాడీల ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు బలగ రాధ పేర్కొన్నారు. మంగళవారం సాలూరు పట్టణంలో అంగన్వాడీల యొక్క సమ స్యలపై నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ పీ అంగన్వాడీల ఉద్యోగుల సంఘం అధ్యక్షు రాలు బలగ రాధ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించాలని అన్నారు. అలాగే కనీస వేతనాలను అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రజలకు అంగన్వాడీలు అత్యవసర సేవలను అందిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదని ఇది చాలా బాధాకర విషయం అని అన్నారు.ఇప్పటికైనా అంగన్వాడీలు చేస్తున్న సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి తగు న్యాయం చేకూరుస్తారని కోరారు.రాష్ట్రంలో అంగన్వాడీలు చేస్తున్న శ్రమకు గుర్తించి కనీస వేతనాలు అందించాలని కోరారు. అంగన్వాడీల అందిస్తున్న శ్రమను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరణ చేసి వారికి మహిళల పట్ల ఉండే బాధ్యతను చాటుకుంటారని ఆమె తెలిపారు. అంగన్వాడీలను అక్క చెల్లెలుగా భావించి వారికి తగు న్యాయం చేకూరుస్తారని అంగన్వాడి ఉద్యోగుల సంఘం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగుల సంఘం కార్యదర్శి పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించి గిరిజనులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మూడు సంవత్సరాల నుండి గిరిజన గ్రామాలయిన మెట్టపాలెం, లక్ష్మీపురం, బొడ్డపాడు, గాదిలోవ, ఎగువవలస తదితర గిరిజన గ్రామాల గిరిజనులకు ఎటువంటి పనులు లేనందున ఆకలితో అలమటిస్తూ పస్తులుంటున్నారని, తక్షణమే ఉపాధి హామీ పనులు కల్పించి గిరిజనులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (సీపీఐ అనుబంధ) జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు డిమాండ్ చేశారు. ఎస్.కోట ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు ఉపాధి పనులు కల్పించాలని కోరుతూ మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా పురం అప్పారావు మాట్లాడుతూ 3 సంవత్సరాల నుండి ఉపాది పనులు కల్పించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, 3సం.ల క్రితం రిజర్వు ఫారెస్టులో పనిచేసిన గిరిజనులకు అప్పటి బిల్లులు ఇవ్వాలని, రెండేసి గ్రామాలకు ఒకచోట పని కల్పించి మౌలిక సదుపాయాలు కల్పించాలని, రెండు కిలోమీటర్ల దూరంలో పనికల్పిస్తే ట్రావెలింగ్ అలవెన్సు ఇచ్చి ఒక పూట పని మాత్రమే ఇవ్వాలని, అర్హత ఉన్నవారందరికీ జాబ్ కార్డులిచ్చి పని చేసిన వారందరికీ సం.కి 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని సూచించారు. లేనిపక్షంలో గిరిజనులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో గిరిజనులు గమ్మెల సన్నిబాబు, ఎ. కన్నయ్య, ఎ. కృష్ణవేణి, దుమ్మెర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మరో 71 అభిలాష గ్రంధాలయాలు ప్రారంభం

విశాలాంధ్ర - బెలగాం : జిల్లాలో అత్యంత ఆదరణ పొందుతున్న తరుణంలో మరో 71 అభిలాష గ్రంధాలయాలు కొత్తగా ప్రారంభం అయ్యాయి. జిల్లాలో ఇప్పటికే 98 గ్రంధాలయాలు గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేయగా వాటికి అదనంగా మరో 71 సచివాలయాల్లో గ్రంధాలయాలు ప్రారంభించి ఉన్నత విద్యను అభ్యసించి పోటి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న యువతకు మరింత విశ్వాసాన్ని అందించడం జరిగింది. 168 అభిలాష గ్రంధాలయాలలో వివిధ పరీక్షలకు ఉపయోగపడే 132 పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగింది. ఉపాధ్యాయ నియామక డీఎస్సీ నోటిఫికేషన్ రాష్ట్రంలో ఇవ్వడం, చాలామంది విద్యార్థులు ఆ పరీక్షకు సన్నద్ధం అవుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమగు 27 రకాల పుస్తకాలను కొత్తగా సరఫరా చేసి యువతకు అందుబాటులో ఉంచడం జరిగింది. 27 సెట్లు అనగా 54 పుస్తకాలు డీఎస్సీ సంబంధించి పంపిణీ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యువత త్వరగా సన్నద్ధం కావడానికి అనుగుణంగా పుస్తకాలు పంపిణీ శరవేగంగా చేయడం జరిగింది. అభిలాష గ్రంధాలయాలలో 2,748 మంది పుస్తకాలు పొందుటకు యాప్ లో ఇప్పటి వరకు నమోదు చేసు కున్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న 2,650 మంది వరకు యువత పుస్తకాలను వినియోగించుకోవడం జరుగుతోంది. యువత పెద్ద ఎత్తున పుస్తకాలను వినియోగించుకొని ఉన్నత పోస్టులలో ఎంపిక కావాలని, వారి కుటుంబాల్లో విప్లవాత్మక మార్పులు రావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకాక్షించారు.

## చంద్రబాబు అబద్ధపు హామీలు నమ్మి మోసపోకండి : డిప్యూటీ సిఎం రాజన్నదొర

విశాలాంధ్ర - సాలూరు రూరల్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చి మోసకారని ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కానీ అబద్ధపు హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడతారని డిప్యూటీ సిఎం రాజన్నదొర అన్నారు.మంగళవారం బాగువలస గ్రామంలో 4092 మంది మహిళా లబ్ధిదారుల 4 వ విడత చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం వైయస్సార్ క్రాంతిపథం అధికారులు,ఎంపిడిఓ ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సిఎం రాజన్నదొర పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ప్రజలకు లబ్ధి చేకూరాలంటే మరొకమారు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కి అవకాశం కల్పించాలని కోరారు.చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ లు మోసగాళ్లన్నారు. 2014 ఎన్నికలలో ఇచ్చిన డ్వాక్రా,రైతు ఋణ మాఫీ హామీలను నెరవేర్చలేదన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని ప్రచారం చేసి యువతకు ఒక్క ఉద్యోగ అవకాశం కూడా కల్పించలేదన్నారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సచివాలయాలను ఏర్పాటు చేసి పెద్ద మొత్తంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు.ఫింఛన్ లబ్ది దారులకు నిబంధనలు సడలించి ఎక్కువ మొత్తం లో లబ్ధిదారులకు ఫించను అందేలా చర్యలు తీసుకున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు కార్యక్రమంలో ఎంపిపి రాములమ్మ,స్థానిక సర్పంచ్ రెడ్డి.సుకన్య, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్ పర్సన్ రెడ్డి.పద్మావతి,ఎఎంసి ఛైర్‌పర్సన్ దండి.అనంతకుమారి, వైకాపా సీనియర్ నాయకులు దండి.శ్రీనివాసరావు,సువ్వాడ .రామకృష్ణ, కళ్ళేపల్లి.త్రినాధరావు, వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు సువ్వాడ. భరత్ శ్రీనివాస్, సర్పంచ్ లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు ....

## బాబు జగజ్జీవన్ రాం ఆశయాలు భావితరానికి స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : బాబు జగజ్జీవన్ రాం ఆశయాలు భావితరానికి స్ఫూర్తిదాయకమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి జంక్షన్లో బాబు జగజ్జీవన్ రావు విగ్రహ ఏర్పాటుకై శంకుస్థాపన చేశారు. ముందుగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మీడియాతో మాట్లాడుతూ దేశానికి ఉత్కృష్టమైన సేవలను అందించిన మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన గురుతరబాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. అందుకోసమే ఆ మహా నేతల విగ్రహాలను నెలకొల్పుతున్నట్లు చెప్పారు. బాబు జగజ్జీవన్ రామ్ చిన్నతనం నుండి అనేక కష్టాలను ఎదుర్కొని ఉన్నత శిఖరాలను అధిరోహించారని అన్నారు. భారత దేశ ఉప ప్రధానిగా ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నగరంలో అనేకమంది మహానుభావుల విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, మహాత్మా గాంధీ, కోడి రామ్మూర్తి, ఛత్రపతి శివాజీ వంటి ఎంతోమంది విగ్రహాలను నెలకొల్పడం ద్వారా స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అన్న భావనను వ్యక్తం చేశారు. విగ్రహాలు ఏర్పాటే అభివృద్ధి అన్న విషయాన్ని తాము ఎప్పుడూ చెప్పలేదని, దేశానికి సేవలు అందించిన మహనీయుల ఆశయాలను మననం చేసుకునేందుకే విగ్రహాలను నెలకొల్పినట్లు వివరించారు. వివిధ సంఘాల నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తనను కోరారని అటు పిమ్మట విగ్రహ ఏర్పాటుకు కృషి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జి.వి.ఎల్ నరసింహారావుకి ఎం.పి టికెట్ కేటాయించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : టిడిపి, జనసేన బిజెపి పార్టీల పొత్తులలోని భాగంగా ఉత్తరాంధ్ర ఉమ్మడి జిల్లాలలో బి.జే.పి పార్టీ తరుపున జి.వి.ఎల్ నరసింహారావుకి ఎం.పి టికెట్ కేటాయించాలని జిల్లా బి.జే.పి నాయకులు కోరారు,ఈ సందర్భంగా జిల్లా బి.జే.పి ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు,ఓబీసీ బి.జే.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ మంది అమ్మాజీ ఓ ప్రయివేట్ హొటల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఉన్న బడుగు బలహీన వర్గాల సమస్యలను ఇటీవల కాలంలో జివిఎల్ పర్యటించి తెలుసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చేరువ చేయటంలో కృషి చేస్తామన్న ఏకైక నాయకుడు జివిఎల్ అని కొనియాడారు, బిజెపి ఎంపీ టికెట్ ను జి.వి.ఎల్ కి కేటాయించాలని కోరారు.ఈ సమావేశంలో ఇమంధి సుదీర్,రాజేష్,బగ్గం వినీత, నీలాపు దేవి పాల్గొన్నారు.

## టీడీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - కురుపాం : మండలంలోని మరిపల్లి పంచాయతీలో నాగరగూడ, నాగర తదితర గ్రామల్లో సోమవారం సాయంత్రం టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి టీ. జగదీశ్వరి గెలుపుకు ఎంపీపీ బొంగు సురేష్, జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యులు రంజిత్ కుమార్ నాయక్ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్య క్రమం నిర్వహించి రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు హెచ్. సుబ్బలక్ష్మి, సుక్కు టిడిపి నాయకులు శ్రీను, రమేష్, మన్మధ పాల్గొన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో 11 ఎకరాలు దేవుడు భూములు ఉన్నాయని

విశాలాంధ్ర - రామభద్రపురం : 12 జిల్లాలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో 11 ఎకరాలు దేవుడు భూములు ఉన్నాయని జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ టి, అన్నపూర్ణ అన్నారు. బుధ వారం తారాపురం శ్రీ ఉమా ఉగ్గేశ్వర స్వామి శివాలయం ధర్మకర్త తు లగాపు మూర్తి శివాలయమునకు సంబంధించి కొంత భూమి ఆక్రమణకు గురి అయిందని ఫిర్యాదు రావడంతో అందులో భాగంగానే విచారణ నిమిత్తం గ్రామానికి రావడం జరిగిందని అన్నారు. 2011లో ఈ ఆలయమును దేవాదాయ ధర్మాదాయ శాఖలో విలీనం చేయడం జరిగిందని అన్నారు. ఆలయమునకు సంబం ధించిన స్థలాలు గాని భూములు గాని ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని అన్నారు. ఈ ఆలయమునకు సంబంధించి 23 సెంట్లు విస్తీర్ణం ఉందని దానిలో 14 మంది గత కొన్ని సంవత్స రాలుగా ఇల్లులు, పశువుల శాలలో ఏర్పాటు చేసుకుని ఉంటున్నారని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖకు శాశ్వతంగా అధిరూపంలో నెలవారి చెల్లించిన వారికే అక్కడ నివాసముండే హక్కు ఉంటుందని చెల్లించిన వారిని అక్కడ నుంచి తొలగించడం జరుగుతుందని ఆక్రమణదారులతో అన్నారు. అలాగే ఆలయ ధర్మకర్తలు కూడా అవినీతికి పాల్పడకుండా నెలనెలా అద్దె రూపంలో వచ్చే డబ్బులను ఆలయ అభివృద్ధికి వినియోగించాలి తప్ప ఆలయ ధర్మకర్తల సొంత వినియోగానికి ఖర్చు పెట్టరాదని అన్నారు. ఆలయ నీ కి వచ్చే ఆదాయమును ధర్మకర్తలు ఇష్టానుసారం వినియో గిస్తే దేవాదాయ ధర్మదాయ శాఖ విచారణ జరిపి వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ఆలయ భూములు కూడా ఆలయ ధర్మకర్తలు అమ్మకానికి పాల్పడితే ధర్మకర్తలపైచర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి సీతారాం, ఎంపీటీసీ ప్రతినిధి చిన్నారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందిస్తున్న సీఎం జగన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైసీపీ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13 ఏళ్ల క్రితం ఆవిర్భవించి ఎన్నో విజయాలను సొంతం చేసుకుందన్నారు. పార్టీ పెట్టిన అనతి కాలంలోనే అధికారాన్ని చేజిక్కించుకుని సుపరిపాలన అందిస్తోందన్నారు. ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందు తుందన్నారు. మరోసారి వైసీపీకి అధికారాన్ని ప్రజలు ఇచ్చినట్లయితే మరింత సుఖసంతోషాలతో ప్రజలు వర్ధిల్లు తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 2019 ఎన్నికలలో ప్రజలు వైసిపి ని ఆశీర్వదించి 151 స్థానాల్లో స్థానాలను గెలిపించారని గుర్తు చేశారు. అధికారాన్ని చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలనింటిని నెరవేర్చుతూ ప్రజావసరాలను తీరుస్తూ పాలన సాగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో ప్రగతిని సాధిస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, వైసీపీ నగర అధ్యక్షుడు ఆసపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్వీవి రాజేష్, నడిపేన శ్రీనివాసరావు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోండి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర - భోగాపురం, నెల్లిమర్ల, విజయనగరం : ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. సున్నిత ప్రాంతాలుగా గుర్తింపు పొందిన భోగాపురం మండలం ముంజేరు, నెల్లిమర్ల మండలం మల్యాడ గ్రామాల్లో ఓటర్లకు మంగళవారం అవగాహనా సదస్సులు నిర్వ హించారు. ఈ సదస్సుల్లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి దీపిక పాల్గొని, జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని ఓటర్లకు భరోసా నిచ్చారు. కలెక్టర్ నాగలక్ష్మి మాటా డుతూ, ప్రతీఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. ఎటువంటి భయభ్రాంతులకు, ప్రలో భాలకు గురికావద్దని సూచించారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రతీఒక్కరూ వినియో గించుకొనే స్వేచ్ఛాయుత వాతా వరణాన్ని కల్పించామని, శతశాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ స్థాయి అవగాహనా గ్రూపులను ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే ప్రతీ పది పోలింగ్ కేంద్రాలకు ఒక సెక్టార్ అధికారిని, పోలీసు శాఖ నుంచి కూడా మరో సెక్టార్ అధికారిని నియమించామని తెలిపారు. ఓటు వేయడంలో తమకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా కేంద్రం నుంచే వీటిని పర్యవేక్షిస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని 85 ఏళ్ళు పైబడ్డ వృద్ధులు, దివ్యాంగులు తమ ఇంటివద్దనే ఓటుహక్కును వినియోగించే అవకాశాన్ని తొలి సారి ఈ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ కల్పించిందని చెప్పారు. ముందుగా దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించు కోవచ్చునని కలెక్టర్ చెప్పారు. జిల్లా ఎస్‌పి దీపిక మాట్లాడుతూ, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వ హించేందుకు అనుగుణమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ఓటర్లకు ధైర్యాన్ని, భరోసాను కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని చెప్పారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాల్లో ఇప్పటికే పోలీసు కవాతు నిర్వహించా మన్నారు. ఓటు వేయడంలో ఏమైనా సమస్యలు ఎదురవుతాయని భావిస్తే, నిర్భయంగా తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. గత ఎన్నికలో జరిగిన వివాదాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలను చేపట్టామన్నారు. దీనిలో భాగంగా కొందరిని బైండోవర్ కూడా చేశామన్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తామని, దీనిపై ఎటువంటి సందేహాలు పెట్టుకోకుండా, ప్రతీ ఒక్కరూ నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించు కోవాలని ఎస్‌పి కోరారు. ఈ కార్యక్రమాల్లో ట్రైనీ ఐపిఎస్ అధికారి మండ జావలి ఆల్ఫాన్స్, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, డిఎస్‌పి ఆర్.గోవిందరావు, సిఐలు ఎ.రవి కుమార్, వెంకటేశ్వ ర్రావు, రెండు మండలాల తాశిల్దార్లు శ్యామ్ ప్రసాద్, ధర్మరాజు, ఎంపిడిఓలు జి.చంద్రకళ, రామారావు, ఎన్నికల డిటిలు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## మున్సిపల్ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాసరావుకు స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆదేశించారు.సాధారణ ఎన్నికల బదిలీలలో భాగంగా పార్వతీపురం పురపాలక సంఘం కమీసనర్ గా బదిలీపై వచ్చిన శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావుని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వారికి స్వాగతం పలుకుతూ పురపాలక సంఘంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పుర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు.

## వైసీపీతోనే సామాజిక న్యాయం : ఎమ్మెల్యే బడ్డుకొండ

విశాలాంధ్ర - నెల్లిమర్ల : వైసిపితోనే సామాజిక న్యాయం సాధ్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లి మర్లలో వైఎస్ఆర్ సీపీ ఆవిర్భావించి 13 వసంతాలు పూర్తయిన సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించి ఎన్నో సవాళ్లను అధిగమించి 2019లో అధికారం చేపట్టారని వెల్లడించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందిపరిచిన 99శాతం హామీలను నెరవేర్చినట్లు చెప్పారు. సంక్షేపాలన కొనసాగాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైసిపి నగరపంచాయతీ అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, యువజన విభాగం నగరపంచాయతీ అధ్యక్షులు హరీష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ధీరా సహకారంతో యువతకు క్రీడా కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - జామి : మండలంలోని గజపతినగరం నియోజకవర్గం పరిధిలో ఉన్న 12 పంచాయతీల యువతకు ధీర ఫౌండేషన్ సహా కరంతో క్రికెట్ కిట్లును, వాలీబాల్ కిట్లును పంపిణీ చేసారు. మంగళవారం సాయంత్రం మండలంలోని కుమరాం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 12 గ్రామాల యువతను వైసీపీ నేతలు అక్కడకు రప్పించారు. కిట్లును గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్శయ్య కుమారుడు బొత్స సాయి గురునాయుడు చేతుల మీదుగా ఆయా గ్రామాల యువకులకు అందజేసారు. గ్రామీణ ప్రాంతాలలో యువకులకు మరింత సహకారం అందిస్తామని తెలిపారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అప్పలనర్శయ్యకు మీవంతు సహకారం అందించాలని యువకులను కోరారు. ఈకార్యక్రమానికి మండల వైసీపీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, డిసిసిబి డైరెక్టర్ పాంద్రంకి సంజీవి, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, మండల జెసిఎస్ చైర్మన్ సీరెడ్డి చంద్రునాయుడు, మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు పిన్నింటి రవికుమార్,కంది నరసింగరావు, తోటమధు, 12గ్రామాల సర్పంచ్‌లు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇల్లు పట్టాలు మంజూరు : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - రామభద్రపురం : అర్హులందరికీ ఇల్లు పట్టాలు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు ఎస్ వెంకటనప్పలనాయుడు అన్నారు. మంగళవారము స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద కొండ కెంగువ గ్రామానికి చెందిన ఇల్లు లేని నిరుపేదలకు 90 డేస్ లో 52 పట్టాలు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు వైకాపా ప్రభుత్వం మాట మీద నిలబడుతుందని అన్నారు. నిరుపేదలకు అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ అధ్యయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సులోచన రాణి, పలువరు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## సీతారాముల ఆలయాన్ని దర్శించిన ప్రముఖులు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : స్థానిక చిక్కాల వీధిలో వేంచేసియున్న సీతారాముల ఆల యాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సతీమణి, మాజీ కౌన్సిలర్ కోలగట్ల రమణి మంగళ వారం దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా సీతారాములకు అరతులం బంగారు ఆభరణాలను, పట్టు వస్త్రాలను సమర్పించారు. డ్రై ఫ్రూట్స్ వంటి కానుకలను అందించారు. పుష్పాలు, ఫలాలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చిక్కాల వీధిలో సీతారాములు కొలువై ఉన్నారని అన్నారు. కోరిన కోరికలు తీర్చే సీతారాములు అంటే ఈ ప్రాంత వాసులకు ఎంతో నమ్మకం అని అన్నారు. భక్తి భావంతో తాము బంగారు ఆభరణాలను, పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నాల కనకరత్నం, రెడ్డి పద్మావతి, చిక్కాల వీధి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీలను జగన్ మోసం చేసారు

## పాలవలస యశస్వి

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : రాష్ట్రం లో మైనారిటీ వర్గాలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మోసం చేసారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనసేన తెదేపా సంయుక్త కమిటీ రాష్ట్ర సభ్యురాలు పాలవలస యశస్వి అన్నారు. మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి మైనార్టీ ముస్లింలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా చేసిన మోసాలను ప్రజలకు తెలిసేలా తయారు చేసిన క్యాలెండర్‌ను తన కార్యాలయం లో మంగళ వారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా అధ్యక్షులు షేక్ అన్సర్, ఉపాధ్యక్షులు భాష, సెక్రెటరీ అలీమ్ భాయ్, సంఘ నాయకులు అలీ ఉత్తరాంధ్ర అధికార ప్రతినిధి హుస్సేన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నయ్యవలసలో బాబు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

విశాలాంధ్ర - సీతానగరం : రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపి ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించడానికి అంతా కష్టపడి పనిచేయాలని, సూపర్ సిక్స్ కార్యక్రమాలను అందరికీ తెలియజేయాలని పార్వతీపురం ఉమ్మడి టీడీపీ అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు.మంగళవారం సాయంత్రం మండలంలోని చిన్నయ్య వలస గ్రామంలో భాబుష్యూరిటీ -భవిషత్ కు గ్యారంటీ కార్యక్రమంగూర్చి, సూపర్ సిక్స్ కార్యక్రమాల గూర్చి అందరికీ తెలియజేసేందుకు విచ్చేసిన విజయ్ ఛంద్రకు మహిళలు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. విజయ్ చంద్ర టీడీపీ కార్యక్రమాలు గూర్చి వివరించారు. టీడిపి- జనసేన, బీజేపి ఉమ్మడి అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాల నాయుడు,, సాల హరిగోపాల్, గొట్టాపు వెంకటనాయుడు, బొంగు భాస్కరరావు, రెడ్డి సింహాచలం నాయుడు, బొమ్మినాయిని లక్ష్మణ, బుడితి శ్రీను,, గొట్టాపు అప్పారావు, తేరేజమ్మ గరికయ్య, తెంటు రామారావు, బలగ శ్రీనివాసరావు, యాల్ల శ్రీరాములు, సోమిరెడ్డి రమేష్, కొల్లి సురేష్,ఉడమల సూర్య నారా యణ, రెడ్డిభాస్కరరావు, రెడ్డి బీమశంకరరావు, సబ్బాన జగన్నాధం, పెంట ఉమా,యాల్ల రామి నాయుడు, కర్రి గౌరీశంకరరావు, శంకరరావు మాస్టారు, కంద్యాన రవీంద్ర, సురేష్, జక్కుపకీరు నాయుడు, మర్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ, యోగేశ్వరరావు, బర్ల వెంకటరమణ, సాయి, జనసేన మండల అధ్యక్షులు పి శ్రీనివాసరావు, సాయి, జయ శంకర,చిన్నయ్యవలస గ్రామానికి చెందిన తదితర టీడీపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వ సహకారం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మహిళల ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సహకారం దేశంలోనే చిరస్మరణీయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం రింగ్ రోడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన నాలుగో విడత చేయూత పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 11,094 మంది మహిళలకు గాను 20,80,12,500 రూపాయలు, మండల పరిధిలో ఉన్న 3,296 మంది మహిళలకు గాను, మహిళలు 3296 మందికి గానూ 6.18 కోట్ల రూపాయల మెగా చెక్కులను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 18, 500 రూపాయల చొప్పున ప్రతి ఏడాది అందిస్తూ నాలుగు విడతలగా అందివ్వడం గొప్ప విషయం అన్నారు. మహిళల కోసం అన్ని పథకాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఆయనేనని అన్నారు. ఒకటో తేదీ కల్లా పింఛన్లను ఇంటి వద్దకే తెచ్చి అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు సచివాలయాలను ఏర్పాటు చేసామన్నారు. అనేక గ్రామాలకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఇంటింటి కులాయిలను 75% పూర్తి చేశామని, మరోసారి తమకు అవకాశం ఇస్తే పూర్తిస్థాయిలో ప్రతి ఇంటికి కులాయి ఏర్పాటు చేసే బృహత్తర కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈసారి కూడా తాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్ను కున్నట్లయితే మరింత మేలైన పాలన సాగుతుందని అన్నారు. తనను శాసనసభ్యునిగా మరోసారి గెలిపించినట్లయితే సమస్యలేని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.